# పస్తులతో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు లస్కర్లు..!

**పక్క రాష్ట్రం నుండి కాంట్రాక్టు**
**లస్కర్లుగా తెలంగాణకు ట్రాన్స్ఫర్**
**14 నెలలు అయినా**
**రూపాయి జీతం అందని వైనం**
**అగ్రిమెంట్ బేసిక్‌లో మార్చిలోనే**
**ఉద్యోగాలు కోల్పోయిన 75 మంది**
**75 మంది లస్కర్లను విధుల్లోకి మళ్లీ**
**కొనసాగించారా ! లేక తొలగించారా.. ?**
**తెలియని అయోమయం..**
**సీఎం పర్యటనతోనైనా న్యాయం జరిగేనా ..?**

ఉమ్మడి పాలమూరు జిల్లాలో 65 గ్రామాలను ముంచిన శ్రీశైలం ప్రాజెక్టు దృశ్యం



**కొల్లాపూర్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త :** అడగంది అమ్మయినా బువ్వ పెట్టదన్న చందంగా అడిగిన అన్నం పెట్టే నాథుడే లేని ఉమ్మడి పాలమూరు జిల్లా శ్రీశైలం నిర్వాసితుల గోడు! చెబితే భారతం వింటే రామాయణం అన్న చందంగా ఉంది. 1980 సంవత్సరంలో శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేసుకోగా, అప్పటికప్పుడు ప్రాజెక్టులో నీళ్ల నిలవడానికి పోలీసు బలగాలను ప్రయోగించి ఉమ్మడి పాలమూరు జిల్లాలో 65 గ్రామాలను రాత్రికి రాత్రి తరలించడం జరిగింది. కట్టుబట్టలతో ఉన్న ఊరు విడిచి సర్వం కోల్పోయి 11,190 కుటుంబాలు. అనేక సంవత్సరాల తర్వాత శ్రీశైలం నిర్వాసితులకు కుటుంబానికి ఒకరికి ఉద్యోగం కల్పిస్తామని హామీతో 1986లో విడుదల చేసిన జిఓ ప్రకారం ఉద్యోగాలు వస్తాయని ఆశపడ్డారు. అది తీరా ఊహించి 37 ఏళ్ల పూర్తి అవుతున్న నేటికి తెలంగాణలో పూర్తి స్థాయిలో అమలు కాకపోవడం దారుణం. కొందరు నిర్వాసితులు నాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వాలపై కోర్టులో కేసులు వేసి ఉద్యోగాలు పొందడం జరిగింది. అలాగే 2011,2012 సంవత్సరంలో నాటి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి హయాంలో 128 మందికి అవుట్ సోర్సింగ్ విధానంలో లస్కర్ ఉద్యోగాలు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం కర్నూలు జిల్లాలో రావడం జరిగింది. నిత్యం ఇక్కడి నుంచి అక్కడికి వెళ్లి 12 వేల జీతంతో ఉద్యోగాలు చేస్తూ ఎప్పటికప్పుడు నెలవారి జీతం వచ్చేది ఇలా పది సంవత్సరాలు పొరుగు రాష్ట్రంలో విధులు నిర్వహించారు. తమకు ఎప్పుడెప్పుడు పర్మినెంట్ అవుతాయని ఆశించిన వారికి తెలంగాణ రాష్ట్రం రావడంతో పెద్ద గుదిబండగా మారింది. పక్కరాష్ట్రంలో పర్మినెంట్ ఉద్యోగాలు రాక, స్వరాష్ట్రంలో వారికి నియామకాలు లేక అరకొర, చాలీచాలని జీతాలతో ఉద్యోగాలు నిర్వహిస్తున్న సమయంలో ఎన్నికలలో ఇచ్చిన హామీని నిలబెట్టుకోవడానికి కొల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలుపొందిన బీరం హర్షవర్ధన్‌రెడ్డి ఆంధ్రాలో పని చేస్తున్న లస్కర్ ఉద్యోగులను స్వరాష్ట్రానికి తీసుకురావడానికి ప్రయత్నం మొదలు పెట్టి తెలంగాణ సెక్రెటేరియట్, ఆంధ్ర సెక్రెటేరియట్ అమరావతికి తిరిగి పక్క రాష్ట్రంలో లస్కర్‌గా ఉన్నవారికి స్వరాష్ట్రంలో పర్మినెంట్ ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ, ట్రాన్స్ఫర్ కోసం ప్రయత్నించి 75మందిని సొంత రాష్ట్రానికి తీసుకురావడం జరిగింది. తీరా సొంత రాష్ట్రంలో పర్మి నెంట్ ఉద్యోగాలు ఇవ్వడం కుదరదని తెలియడంతో ఒప్పందం ప్రకారం జులై 1,2022 నుండి మార్చి 31,2023 వరకు 9 నెలలు మాత్రమే కాంట్రాక్ట్ ఉద్యోగులుగా నియమించడం జరిగింది. ఇది గమనించని లస్కర్ ఉద్యోగులు ఎమ్మెల్యే హామీతో అగ్రిమెంట్లపై సంతకాలు చేసి విధుల్లో జాయిన్ అయ్యారు. నాటినుండి నేటికి 14 నెలలు పూర్తి ఏసుకున్న ఒక్క రూపాయి జీతం కూడా విడుదల కాకపోవడంతో ఉన్న ఆస్తులు తాకట్టుపెట్టి ప్రతిరోజు విధులు నిర్వహిస్తూనే ఉన్నారు. పలుసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకుపోగా, అగ్రిమెంట్ ప్రకారం 9 నెలల జీతం నెలకు 19 వేల చొప్పున మాత్రమే ఇస్తామని చెప్పి 14 నెలలు గడిచిన రూపాయి కూడా విడుదల కాకపోవడం జరిగింది. ఆ తర్వాత మార్చి 31,2023 నుండి నేటికి నిర్వహించే విధులకు 75 మంది లస్కర్లకు మరోసారి ఉద్యోగం నిర్వహించే అగ్రిమెంట్ పొడగించారా! లేదా? తెలియని అయోమయ పరిస్థితి.

మళ్లీ ఉద్యోగాలను పొడిగిస్తారా లేదోనన్న హామీకూడా ఇవ్వకుండా వారి జీవితాలతో చెలగాటమాడుతున్నారు. దీంతో పక్క రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ నుండి స్వరాష్ట్రం తెలంగాణలో విధులు నిర్వహిస్తున్న 75 మంది లస్కర్ ఉద్యోగులు మార్చి 31,2023 నాటికి ఉద్యోగాలు కోల్పోయారు. ఇది ఎవరికి తెలియకుండా, ఎవరిని మీడియా ప్రతిపక్షాలతో తన బాధను పంచుకోకుండా, కట్టడిచేస్తూ పర్మినెంట్ ఉద్యోగులుగా ఆర్డర్ ఆపీ ఇస్తామంటూ జీతాలు సైతం పెంచుతామంటూ కాలం వెళ్లదీస్తూ జిల్లా మంత్రులు, స్థానిక ఎమ్మెల్యే వస్తున్నారే తప్ప నేటికి ఎలాంటి హామీ ఇవ్వకపోవడం దారుణం. స్వరాష్ట్రంలో జిఓ 98 ప్రకారం ఉద్యోగాలు కల్పించామంటూ ఊక దంపుడు ఉపన్యాసాలు ఇచ్చి క్షీరాబి. షేకాలు సైతం చేయించుకున్న దాఖలాలు ఉన్నాయి. ఇటీవల మంత్రిహరీష్‌రావు తెలంగాణ భవన్‌లో శ్రీశైలం నిర్వాసితులకు స్థానిక ఎమ్మెల్యే ఉద్యోగాలు ఇప్పిం చినట్లుగా పబ్లిసిటి చేపట్టారు. కానీ నిర్వాసితులు ఉద్యోగాలు రాక కొంత మంది, కాంట్రాక్టు బేసిక్‌లో 75 మందికి ఉద్యోగాలు వచ్చి జీతాలు రాక, మరి కొంతమంది పలుసార్లు గోడు వెళ్లపోసుకున్న ఇదిగో అదిగో అంటూ కాలమెల్లదీ స్తున్నారు. కాళ్లకు చెప్పులు అరిగేలా నేతలు, అధికారు ల చుట్టు తిప్పుకుంటూ నిర్వాసితులను 14 నెలలుగా ముప్పుతిప్పలు పెడుతూనే ఉంది. ఏదేమైనా గతంలో ఉద్యోగాల పొందిన 205 మంది పరిస్థితి ఇలా ఉంటే, సొంత రాష్ట్రంలోనైనా మరికొంత మందికైనా నూతన ఉద్యోగాలు వస్తాయని ఆశించిన నిర్వాసితులకు మొండిచేయి దిక్కయింది. 2011,2012 సంవత్సరంలో త్రిసభ్య కమిషన్ నిర్వహించి 2100 మందికి ఉద్యోగాలు ఇస్తున్నామని ప్రకటించి నేటికి 10 సంవత్సరాలు దాటుతున్న ఒక్క ఉద్యోగం కూడా రాకపోవడం, పైగా ఉన్న వాటిలోని 75 మంది అటు ఆంధ్రలో లస్కర్ ఉద్యోగులుగా కాకుండా, ఇటు తెలంగాణలో కాంట్రాక్టు బేసిక్ ఉద్యోగాలు కాకుండా, ఇటు తెలంగాణలో కాంట్రాక్టు బేసిక్ ఉద్యోగాలు కాకుండా ఉన్న ఉద్యోగాలను పోగొట్టుకునే పరిస్థితి 75 మంది కుటుంబాలకు దావురించింది. చేసేదిలేక శ్రీశైలం నిర్వాసితులు కోర్టుల చుట్టు తిరుగుతూ కాలం వృదా చేస్తున్నారే తప్ప న్యాయ పోరాటం కోసం ప్రభుత్వం ఒత్తిడి పెంచే కార్యక్రమం చేస్తున్న రాష్ట్ర ఐటిశాఖ మంత్రి కెసిఆర్‌కు సైతం వినతి పత్రాలు ఇస్తున్నా న్యాయం జరగని పరిస్థితి దాపురించింది. ఏదేమైనా ప్రతి ఎన్నికల్లో గత 40 సంవత్సరాలుగా గతంలో పలువురు ముఖ్యమంత్రులు హామీలు ఇచ్చి ఆంధ్ర ప్రాంతంలో అమలు చేస్తున్నారే తప్ప, తెలంగాణ ప్రాంతంలో అమలుకు నోచుకోవడం లేదు. గత 9 ఏళ్లగా స్వరాష్ట్రంలో ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, గత ఇరిగేషన్ శాఖ మంత్రి హరీష్‌రావు స్థానిక జిల్లా మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, కొల్లాపూర్, అలంపూర్ ఎమ్మెల్యేలు హర్షవర్ధన్‌రెడ్డి, అబ్రహాంలు కూడా హామీలు ఇస్తూ వాటిని మరిచిపోతూనే ఉన్నారు. ఈనెల 16న పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ప్రారంభోత్సవానికి కొల్లాపూర్‌కు విచ్చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు, రాష్ట్ర మంత్రులు శ్రీశైలం నిర్వాసితులకు జిఓ 98 ద్వారా కొత్త ఉద్యోగాలు ఇస్తారా? లేక ఉన్నవాటికి నెల జీతాలు విడుదల చేస్తారా! వారికి న్యాయం చేస్తారో లేదో? వేచి చూద్దాం! ఏదేమైనా స్వరాష్ట్రంలో సైతం 75 మంది శ్రీశైలం నిర్వాసిత కాంట్రాక్టు లస్కర్ ఉద్యోగుల పరిస్థితి కొండనాలికకు మందు వేస్తే ఉన్న నాలుక ఊడినట్లుగా అయిందని పలువురు భావిస్తున్నారు.



ఆంధ్రాలో పని చేస్తున్న 75 మంది లస్కర్లకు ట్రాన్స్ఫర్ సర్టిఫికెట్లు చేస్తున్న కొల్లాపూర్ ఎమ్మెల్యే (ఫైల్)



మంత్రి కెటిఆర్‌కు తమ గోడును వినిపిస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులు (ఫైల్)





9 నెలలే విధులు నిర్వహించే అగ్రిమెంట్ పత్రాలు

## మహబూబ్‌నగర్ వార్త



నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట

# ప్రాణాలకు తెగించి ఉద్యమంలో పోరాడా..!

**వెనకబడిన జిల్లాను**
**అభివృద్ధి చేసుకోవడం సంతోషాన్నిస్తుంది**
**ఈనెల 16న సిఎం కెసిఆర్ పాలమూరు రంగారెడ్డి**
**ప్రాజెక్టు ప్రారంభిస్తారు**
**రెడ్డి సంఘం ఆత్మీయ**
**సమ్మేళనలో మంత్రి డా.వి. శ్రీనివాస్‌గౌడ్**



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 10 ప్రభాతవార్త:** తన తండ్రి ఉద్యమస్ఫూర్తిగా తెలంగాణ పోరాటంలో పాల్గొన్నానని ఉద్యమంలో తనప్రాణాలు పోయినా ఫర్వాలేదని పోరాటం సాగించామి రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డా.వి.శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. ఏమాత్రం అభివృద్ధి లేకుండా వెనుకబడిపోయిన జిల్లాను తెలంగాణ ఏర్పడిన తర్వాత సీఎం కెసిఆర్ ఆశీర్వాదంతో అన్ని రంగాల్లో అభివృద్ధి చేసు కుందామని పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని భగీరథ కాలనీ, పసులకిష్టారెడ్డి గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన రెడ్డి సంఘం ఆత్మీయ సమ్మేళనానికి సతీసమేతంగా విచ్చేసిన మంత్రి డా.వి శ్రీనివాస్‌గౌడ్‌కు భగీరథ కాలనీ నుండి ఎడ్లబండి మీద ఎక్కించి రెడ్డి సంఘం నాయకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం నవధాన్యాలతో మంత్రికి తులాభారం వేసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా రెడ్డి సోదరులను ఉద్దేశించి మంత్రి ప్రసంగించారు. 2014కు ముందు అన్నిరంగాల్లో వెనుకబడిన మహబూబ్‌నగర్‌జిల్లాలో బాగా అభివృద్ధి చేసుకోవడం ఎంతోసంతోషాన్ని ఇస్తుందని మంత్రి తెలిపారు. 1996 నుంచి ఉద్యోగసంఘాల సమస్యలపై పోరాటం ప్రారంభించానని సీఎం కెసిఆర్ తెలంగాణ జెండా ఎత్తినప్పటి నుంచి ఆయన వెంట నడిచినట్లు పేర్కొన్నారు. తెలంగాణ ఆశయ సాధన పోరాటం చేసినట్లు గుర్తు చేసుకున్నారు. రాష్ట్ర సాధన తర్వాత అన్ని రంగాల్లో వెనుకబడిన నా సొంత ఊరు మహబూబ్‌నగర్‌ను అభివృద్ధి చేసుకుందామని ఇక్కడి నుంచి ఎమ్మెల్యేగా పోటీచేసి ప్రజా ఆశీర్వాదంతో రెండు సార్లు విజయం సాధించానని అన్నారు. కులమతాలకతీతంగా ప్రజలంతా తనను గెలిపించి ఆశీర్వదించారన్నారు. మరోసారి మహబూబ్‌నగర్ ప్రజలు తనను ఆశీర్వదించాలని మంత్రి కోరారు. బోయపల్లిలో ఇప్పటికే రెడ్డి కమ్యూనిటీ హాల్ కోసం స్థలం రూ. 1 కోటి నిధులను అందించామని ఇప్పుడు మెడికల్ కళాశాల సమీపంలో రెండు ఎకరాల విశాలమైన స్థలంలో రూ.3కోట్ల నిధులతో ఐదు అంతస్తులో రెడ్డి కన్వెన్షన్ నిర్మించనున్నామని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు. చెంతనే కృష్ణానది ఉన్నా కనీసం సాగు, తాగునీరు అందించకుండా సమైక్య పాలకులు ఈ ప్రాంతంపట్ల తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శించారని ముఖ్యమంత్రి కెసిఆర్ అండతో ఈనెల 16న పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును ప్రారంభించుకోవడం ఎంతో సంతోషాన్నిస్తోందన్నారు. ముఖ్యమంత్రి సహకారంతో గతంలో ఎవరు కనివిని ఎరుగని విధంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామని భవిష్యత్తు అభివృద్ధి విషయంలోనూ అనేక గొప్ప గొప్ప ప్రణాళికలు ఉన్నాయని తెలిపారు. ఇప్పుడే అన్ని అభివృద్ధి పనులు చేసేన భవిష్యత్తు అభివృద్ధి విషయంలోనూ అనేక గొప్ప గొప్ప ప్రణాళికలు ఉన్నాయని తెలిపారు. ఇప్పుడే అన్ని అభివృద్ధి పనులు చేస్తే భవిష్యత్తులో చేయడానికి ఏముంటుందని ఓ నాయకుడు తనని ప్రశ్నించాడని స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఎంతో వెనుకబాటుకు గురైన ఈ ప్రాంతానికి ఎంత సేవచేసినా తక్కువేనని ఆయన అన్నారు. ఉమ్మడి జిల్లాలో ప్రజాక్షేత్రంలో ఉంటూ మంచి అభివృద్ధి పనులు చేస్తున్నారని ఉద్దేశంతోనే సీఎం కెసిఆర్ మరోసారి అందరికి ఎమ్మెల్యేలుగా పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మహబూబ్‌నగర్‌లో భూదందాలు ఆక్రమణలు దౌర్జన్యాలు లేకుండా చేశామని భవిష్యత్తులోనూ ప్రశాంతంగా ఉండేలా చూస్తామన్నారు. ఎవరూ అడగకపోయినా ఊహించని విధంగా ఐటి కారిడార్ తీసుకువచ్చామని ఇప్పటికే ఐటి టవర్‌లో మూడు అమెరికా సాఫ్ట్‌వేర్ పరిశ్రమలు తమ సేవలు ప్రారంభించాయని త్వరలో అమెరికా నుంచి మరో సంస్థను తీసుకువస్తామని మంత్రి కెటిఆర్ ఇప్పటికే హామీ ఇచ్చారని తెలిపారు.

**నా గెలుపు కోసం రాత్రి పగలు తేడా లేకుండా కష్టపడ్డారు..**

**ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి**

ఎమ్మెల్సీగా పోటీలో నిలిచిన తన గెలుపుకోసం మంత్రి శ్రీనివాస్‌గౌడ్ రాత్రి, పగలు తేడా లేకుండా ఎంతో శ్రమించారని ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి తెలిపారు. ఎన్నిక ఏకగ్రీవం అయ్యేలా చేసిన ఘనత మంత్రిదేనని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ సహకారంతో గతంలో ఎప్పుడులేని విధంగా మహబూబ్‌నగర్‌ను మంత్రి శ్రీనివాస్‌గౌడ్ తీర్చిదిద్దారని తెలిపారు. భవిష్యత్తు తరాల కోసం అవసరమైన అభివృద్ధిని మంత్రి ఇప్పుడే చేసి చూపించారని అన్నారు. ఉమ్మడి జిల్లాలోని మహబూబ్‌నగర్‌ను నంబర్ వన్ స్థానంలో నిలిపారన్నారు. ఇప్పటికే రెండుసార్లు శ్రీనివాస్‌గౌడ్‌ను ఎమ్మెల్యేగా గెలిపించిన మహబూబ్‌నగర్ వాసులు మరోసారి లక్ష ఓట్ల మెజార్టీతో అఖండ విజయం కట్టబెట్టాలని కోరారు. అభివృద్ధి ప్రదాత అయిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్ మరోసారి ఘనవిజయం సాధించడంలో రెడ్డి సోదరులు కీలకపాత్ర వహించాలన్నారు.

**అప్పటికి ఇప్పటికీ అభివృద్ధిలో తేడా చూడండి**

**ఎంపి మన్నె శ్రీనివాస్‌రెడ్డి**

స్వాతంత్ర్యం ఏర్పడినప్పటి నుంచి మహబూబ్‌నగర్ అభివృద్ధి పట్ల గత ఎమ్మెల్యేలు ఎవరు ప్రత్యేకంగా దృష్టి సారించలేదని గత పదేళ్లలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ ఆధ్వర్యంలో కనివిని ఎరగని విధంగా అభివృద్ధి సాధ్యమైందన్నారు. మిషన్ భగీరథ కార్యక్రమం ప్రారంభం కాకముదే రామన్‌పాదు పైప్‌లైన్ మరమ్మతులు పూర్తిచేసి తాగునీటిని అందించిన ఘనత మంత్రికే దక్కుతుందన్నారు. బైపాస్‌రోడ్డు కెసిఆర్ అర్బన్ ఎకోపార్కు, ట్యాంక్‌బండ్ కెసిఆర్ అర్బన్ ఎకోపార్కు, ట్యాంక్‌బండ్, శిల్పారామ, విశాలమైన రోడ్లు, పార్కులు మంత్రి వల్లే సాధ్యమయ్యాయన్నారు. హైదరాబాద్ స్థాయి వసతులు మహబూబ్‌నగర్‌లో వచ్చాయని తెలిపారు. నీతి నిజాయితీలో 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేస్తున్న గొప్ప నాయకుడు శ్రీనివాస్‌గౌడ్ అని కితాబునిచ్చారు. ఎంపి ఎన్నికల్లో తాను ఘనవిజయం సాధించడంలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పాత్ర వెలకట్టలేనిదని తెలిపారు.

**గతంలో ఇలాంటి నాయకుడిని చూడలేదు**

**జడ్పీ ఛైర్‌పర్సన్ స్వర్ణ సుధాకర్‌రెడ్డి**

మహబూబ్‌నగర్ చరిత్రలో గతంలో ఎప్పుడూ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ స్థాయి నాయకుడిని తాను చూడలేదని జడ్పీ ఛైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి తెలిపారు. మహబూబ్‌నగర్‌లో జరిగిన అభివృద్ధి మంత్రి పనితీరుకు కొలమానంగా ఆమె అభివర్ణించారు. అభివృద్ధికి కేరాఫ్ అడ్రస్ అయిన మంత్రి శ్రీనివాస్‌గౌడ్‌ను మరోసారి ఘన విజయం సాధించేలా చూసే బాధ్యత మనందరిదని ఆమె పేర్కొన్నారు. ఎంపి మన్నె శ్రీనివాస్‌రెడ్డి, ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, జడ్పీ ఛైర్‌పర్సన్ స్వర్ణ సుధాకర్‌రెడ్డి, ప్రముఖ కవి పొద్దుటూరు ఎల్లారెడ్డి, రైతుబంధు సమితి జిల్లా డైరెక్టర్ మల్లు నరసింహారెడ్డి, జడ్పీటిసిలు విజయనిర్మల రమణారెడ్డి, వెంకటేశ్వరమ్మ రవిందర్‌రెడ్డి, సింగిల్‌విండో ఛైర్మన్ అస్నాపురం రాజేశ్వర్‌రెడ్డి, మార్కెట్ కమిటి వైస్ ఛైర్మన్ గిరిధర్‌రెడ్డి, మున్సిపల్ డిప్యూటి ఫ్లోర్ లీడర్ కట్టారవికిషన్‌రెడ్డి, టీఎస్జీఓ అధ్యక్షుడు రాజీవ్‌రెడ్డి, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు దేవేందర్‌రెడ్డి, శ్రీరాయ జయరామ గ్రూప్ సంస్థల అధినేత బేకరి రాంరెడ్డి, మాజీ మార్కెట్ కమిటి ఛైర్మన్ తిరుపతిరెడ్డి, బిఆర్ఎస్‌వి రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుదీప్‌రెడ్డి, పిఆర్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి రఘురాంరెడ్డి, కౌన్సిలర్లు అనంతరెడ్డి, నీరజా విఠల్‌రెడ్డి, వైస్ ఎంపిపి అనిత పాండురంగారెడ్డి, సర్పంచ్‌లు రమ్యారెడ్డి, యుగంధర్‌రెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి, సుధారెడ్డి, మానసరెడ్డి, గురిజమ్మ, లక్ష్మమ్మ, బాలకిష్టారెడ్డి, టీఎస్జీఓ నాయకులు పటేల్ మహేశ్వర్‌రెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, గిరి మోహన్‌రెడ్డి, వెంకట్రాంరెడ్డి, నరసింహారెడ్డి, నరేందర్‌రెడ్డి, రెడ్డి సంఘాల నాయకులు శరత్‌రెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ వీరనారి ఐలమ్మ..

**విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించిన మంత్రి**

**వనపర్తి ప్రతినిధి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :** తెలంగాణ మహిళల పౌరుషానికి ప్రతీక ఐలమ్మ అని రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా జిల్లా కేంద్రంలో వారి విగ్రహానికి ఆయన ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సమ్మక్క, సారక్క, రాణి రుద్రమ, ఐలమ్మ వంటి వీర వనితలను స్మరించుకోవడం భవిష్యత్ తరాలకు తెలియజేయడం మన విధి అని, వారి స్ఫూర్తితో ఎందరో మహిళలు తెలంగాణ ఉద్యమంలో తమ వంతు పాత్ర పోషించారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్, వాకిటి శ్రీధర్, సంగం నాయకులు జీజే, శ్రీను, సత్యనారాయణ, వెంకటేష్ తదితరులు ఉన్నారు.



చాకలి ఐలమ్మ విగ్రహానికి నివాలర్పిస్తున్న మంత్రి

## పోరాట స్ఫూర్తిని చాటిచెప్పిన పోరాట యోధురాలు ఐలమ్మ..

**గద్వాల జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి**

**గద్వాలప్రతినిధి, సెప్టెంబరు 10 ప్రభాతవార్త :** భూమి, భుక్తి, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ ప్రజల తెగువను పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటిచెప్పిన సాయుధ పోరాట యోధురాలు, వీరవనిత చాకలి ఐలమ్మ అని జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. ఆదివారం చాకలి ఐలమ్మ 38వ వర్ధంతిబి బిసి సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఐడిఓసి కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కలెక్టర్ హాజరై ఐలమ్మ చిత్రపటానికి పూలమాలల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఐలమ్మ స్ఫూర్తితో, వారు చూపించిన బాటలో పేదల సంక్షేమం కోసం జిల్లా ప్రజలు అందరు కంకణ బద్దులు కావాలని వారు కోరారు. కార్యక్రమంలో ఇంఛార్జి సంక్షేమ అధికారి సరో, డిపిఆర్ఓ చెన్నమ్మ, కార్యాలయం ఏఓ వీరభద్రప్ప, 36వ వార్డు కౌన్సిలర్ జయశ్రీ రజక నర్సింలు, నాగరాజు, ఆంజనేయులు, నర్సింలు, బుజ్జిబాబు, విజయ్‌కుమార్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కలెక్టర్

## వీరవనిత చాకలి ఐలమ్మ..!

**భూమి, భుక్తి కోసం ఆమె పోరాటం: చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణలో మంత్రి శ్రీనివాస్‌గౌడ్**

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 10 ప్రభాతవార్త :** భూమి, భుక్తికోసం నా పోరాటం అని చాటి చెప్పిన వీరవనిత చాకలి ఐలమ్మ అని రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి డావి. శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. చాకలి ఐలమ్మ 38వ వర్ధంతిని పురస్కరించుకుని ఆదివారం ఆయన మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని పద్మావతి కాలనీలో ఉన్న గ్రీన్ బెల్టులో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ చాకలి ఐలమ్మ ఏ ఒక్క కులం, వర్గం కోసమో పోరాటం చేయలేదని, పీడిత, పేద వర్గాల కోసం కొట్లాడిన ధీరవనిత అన్నారు. ఆనాటి దొరలు అహంకారంతో ఆడవారి పట్ల అమానుషంగా – మిగతా4లో..



ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న మంత్రి శ్రీనివాస్‌గౌడ్

# బెదిరింపులకు భయపడేది లేదు...

**- హామీలను నేరవేర్చడంలో**
**బీఆర్ఎస్ ప్రభుత్వం విఫలం...**
**- బీఆర్ఎస్ పాలనలో అచ్చంపేట అభివృద్ధి శూన్యం...**
**- డీసీసీ జిల్లా అధ్యక్షులు,**
**అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ**

**అచ్చంపేట, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:** అన్‌పార్లమెంట్ పదాలను వాడుతూ కాంగ్రెస్ కార్యకర్తలను, నాయకులను బెదిరించి భయభ్రాంతులకు గురి చేస్తే భయపడే ప్రసక్తే లేదని, ఎన్ని ఇబ్బందులు తెలెత్తిన, ఎన్ని బెదిరింపులకు గురి చేసిన అచ్చంపేట గడ్డ మా సొంతమని, ఇక్కడి నుంచి పంపించడమే ఏకైక లక్ష్యంగా ముందుకు సాగుతామని డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. ఆదివారం అచ్చంపేట మండలం అక్కారం గ్రామంలో హాత్ సే హాత్ జోడో కార్యక్రమాన్ని నిర్వహిస్తూ గడపగడపకు కాంగ్రెస్ పార్టీ డిక్లరేషన్‌ను అందించి ప్రజలతో బీఆర్ఎస్ పాలనలో చోటు చేసుకుంటున్న అవినీతి, అక్రమాలను వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నేరవేర్చకపోవడంతో సమస్యలను పరిష్కరించాలని స్థానిక ఎమ్మెల్యే గువ్వల బాలరాజును ప్రజలు అడిగితే వారిని బెదిరింపులకు పాల్పడుతూ పాలన కొనసాగించడం ప్రజాస్వామ్యామా అని ఆయన ప్రశ్నించారు. గత ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నేరవేర్చడంలో పూర్తిగా విఫలమయ్యారని ఆయన పేర్కొన్నారు. రైతులకు పంట సాగు కోసం ఎరువులు, విత్తనాలు, డ్రిప్‌లు, వ్యవసాయానికి అవసరమగు పనిముట్లను సబ్సిడీ క్రింద అందించి రైతన్నకు బాసటగా నిలిచామని ఆయన గుర్తు చేశారు. మహిళల అభ్యున్నతి కోసం మహిళా సంఘాల ద్వారా వడ్డీలేని రుణాలను అందించి మహిళల అభివృద్ధే ధ్యేయంగా పనిచేశామని ఆయన పేర్కొన్నారు. ఉన్నత విద్యను చదువుకునేందుకు పేదింటి విద్యార్థులు ఆర్థిక స్థోమత లేక మధ్యలోనే చదువును నిలిపివేస్తున్న తరుణంలో కాంగ్రెస్ పార్టీ ఆ కుటుంబాలకు అండగా ఉండి ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను అందించి పేదింటి విద్యార్థులకు కూడా చదువుకు పేదరికం అడ్డుకాదని నిరూపించి పేదింటి విద్యార్థులను ఉన్నత స్థాయిలో నిలిపిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. ఉపాధి హామీ కూలీలకు రోజు వారి కూలీ డబ్బులు సకాలంలో అందించి జీవనోపాధిని పెంచామన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకాన్ని మాజీ ముఖ్యమంత్రి దివంగత రాజశేఖర్‌రెడ్డి ప్రవేశ పెట్టారని, 100 రోజుల పనిని కల్పించి కూలీలను బాసటగా నిలిచారని ఆయన పేర్కొన్నారు. పేదింటి వారి గృహకల్పనను నేరవేర్చేందుకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇంట్లో ఇద్దరు ఉంటే ఇద్దరికి పెన్షన్ అందించామన్నారు. తెలంగాణ ఉద్యమంలో ఎందరో అమాయకులు మృతి చెందడం చూసి సోనియాగాంధీ మనస్సు చలించి ప్రత్యేక రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిందని, రాష్ట్రం ఏర్పడితే తెలంగాణ ప్రజలు బ్రతుకులు మారుతాయనే ఉద్దేశ్యంతో రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తే కల్వకుంట్ల కుటుంబ బ్రతుకులు మారాయి కానీ తెలంగాణ ప్రజల బ్రతుకులు చింద్రమయ్యాయన్నారు. ఎరువులు, విత్తనాల ధరలు, నిత్యావసర వస్తువుల ధరలు, పెట్రో, డీజీల్ ధరలు పెంచి మధ్య ప్రజల నడ్డి విరుస్తున్నారని ఆయన పేర్కొన్నారు. రాబోవు కాలంలో జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని, ప్రతి పేదవాడికి ఇళ్లు నిర్మించుకోవడానికి రూ. 5లక్షల ఆర్థిక సహాయం, ప్రతి ఆడబిడ్డ తెలంగాణలో ఎక్కడైన ఉచితంగా ప్రయాణం చేయవచ్చునన్నారు. మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు అందిస్తామని, ఏకకాలంలో రూ. 2లక్షల రైతు రుణమాఫీ, రూ. 5వేల పెన్షన్‌ను అందించి బాసటగా నిలుస్తామని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



మహిళలతో మాట్లాడుతున్న డీసీసీ జిల్లా అధ్యక్షులు, అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

## విద్యార్థి విద్యాభివృద్ధికి రూ.3.20లక్షల ఆర్థిక సహాయం

**నాగర్‌కర్నూల్‌ప్రతినిధి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:**నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని హౌసింగ్ బోర్డు బీసీ కాలనికి చెందిన ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న సాయి పల్లవి కా ్లస్మెట్ క్లబ్ ఆధ్వర్యంలో క్లబ్ ప్రతినిధి చిత్త నూరి భాస్కర్ ఆదివారం రూ.2లక్షల ఆర్థిక సహాయం అందించారు. మొదటి సంవత్స రం రూ.1.20లక్షల ఆర్థిక సహాయం అం దించినట్లు ఆయన పేర్కొన్నారు. సాయి ప ల్లవి ఇంజనీరింగ్ పూర్తయ్యే వరకు విద్యాభి వృద్ధికయ్యే ఖర్చు క్లబ్ తరుపున భరిస్తానని ఆయన తెలిపారు. సాయి పల్లవికి ఆర్థిక స హాయం అందించడం పట్ల కుటుంబ సభ్యు లు క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో క్లబ్ వ్యవస్థాక అధ్యక్షులు వాస రాఘవేం దర్, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు లక్ష్మి రాఘవేందర్, నాగర్ కర్నూల్ అధ్యక్షులు చంద్రమోహన్‌రెడ్డి, రాష్ట్ర ప్రతినిధి కేపీ ప్రసాద్, జిల్లా ప్రతినిధి సంబు శ్రీను తదితరులు ఉన్నారు.



## ఎమ్మెల్యే అభ్యర్థిగా ధరఖాస్తు...

**-అచ్చంపేట బీజేపీ నాయకులు శ్రీకాంత్ భీమా**

**అచ్చంపేట, సెప్టెంబర్10 ప్రభాతవార్త:**అచ్చంపేట నియోజకవర్గం నుంచి బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి గా అవకాశం కల్పించాలని అచ్చంపేట బీజేపీ ని యోజకవర్గ నాయకులు శ్రీకాంత్ భీమా నాంపల్లి బీజేపీ పార్టీ కార్యాలయంలో ధర ఖాస్తు చేసుకున్నారు. ఏబీవీపీలో పనిచేసిన అనుభవం, విలేజ్ డెవ లప్‌మెంట్ ఫౌండే షన్ ద్వారా నియోజకవర్గ ప్రజలకు చేసిన సేవ,పార్టీ ఇచ్చిన కార్యక్రమాల్లో చురు కుగా పాల్గొంటూ పార్టీని క్షేత్ర స్థాయిలో తీసుకెళ్లి అచ్చంపేట గడ్డపై బీజేపీ జెండాను ఎగుర వేసే విధంగా పనిచేస్తున్న యువ నాయకు డిగా యువతకు రాజకీయాల్లో అవకాశం క ల్పిస్తానని ఆశిస్తూ నియోజకవర్గ ప్రజలకు, కార్యకర్తలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి వారి కష్టా సుఖాల్లో తోడుం టానని, నా మీద ఇప్పటి వరకు చూపించిన ప్రేమానురాగాలకు రుణపడి ఉం టానని, అచ్చంపేట గడ్డపై బీజేపీ జెండాను ఎగురవేసేందుకు అహర్నిశలు కృషి చేస్తానని, ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించాలని కోరారు. ఆయన వెంట బీజేపీ రాష్ట్ర నాయకులు గుర్వ రెడ్డి, మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యవర్గసభ్యులు హమీద్, సాయియాదవ్ తదితరులు ఉన్నారు.



## అంతర్జాతీయ స్థాయిలో వాసవీక్లబ్ సేవలు..

**కల్వకుర్తి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:**అంతర్జాతీయ స్థాయిలో వాసవీక్లబ్ ద్వారా సామాజిక సేవా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని వాసవీక్ల బ్ ఇంటర్నేషనల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ జూలూరి రమేష్‌బాబు అన్నారు. జిల్లా 101 రీజియన్ వన్ రీజియన్ కాన్ఫరెన్స్ సమావే శానికి జూలూరి రమేష్‌బాబు ముఖ్య అతిథి గా హాజరయ్యారు. వరంగల్‌లోని వాసవీ భ వన్‌లో నిర్వహించిన నోముల వారి సేవా పురస్కారాలు అనే పేరుపై సమావేశం నిర్వ హించారు.ఈసమావేశంలో జూలూరి రమేష్ బాబు మాట్లాడుతూ దేశంలో ఎన్నో క్లబ్‌లు ఉన్నాయని, వాటన్నింటికి వాసవీక్లబ్ విభి న్నమన్నారు. వాసవీక్లబ్ దేశంలో పుట్టి అంతర్జాతీయ స్థాయికి ఎదిగిందన్నారు. ఇందులో కేవలం ఆర్యవైశ్యులు మాత్రమే సభ్యులుగా ఉంటారని, సేవలు మాత్రం సమాజంలోని అన్ని వర్గాలకు అం దిస్తున్నామన్నారు. ఎన్నో అవార్డులు సాధించామన్నారు. వరంగల్ వాసవీక్లబ్ సేవా కార్యక్రమాలను మరింత విస్తృతపర్చాలన్నారు. అంతకు ముందు జూలూరి రమేష్‌బాబును, కలిమిచెర్ల రమేష్‌లను శాలువాలు, పూలమాలలతో సన్మానించి మెమెంటోలు బహుకరించారు. కార్యక్రమంలో జిల్లా 101 గవర్నర్ గీత, రీజీయన్ చైర్మన్ నోముల నాగమణి ప్రవీణ్, వాసవీక్లబ్ ప్రొగ్రాం కోఆర్డినేటర్ కలిమిచెర్ల రమేష్‌తో పాటు వాసవీక్లబ్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఆలయ పునర్ నిర్మాణం ...

**-శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు**

**అచ్చంపేట, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:**చారకొండ మండల పరిధిలోని శిర్స నగండ్ల గ్రామంలో ని ర్మించనున్న శ్రీ ఆంజనేయస్వామి ఆలయ పునర్ నిర్మాణంలో భాగంగా ఆదివారం చేప ట్టిన శంకుస్థాపన కార్యక్రమానికి అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు ముఖ్య అతిథి గా హాజరై శంకుస్థాపన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ దైవ సంకల్పంతో రా ష్ట్రంలో ఉన్న ఆలయాలను పునర్ నిర్మించి భక్తులకు ఇబ్బందులు లేకుండా ఆలయాల దర్శనానికి వీలుండే విధంగా చూస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అచ్చంపేట నియోజ కవర్గంలోని మద్దిమడుగు, ఉమా మహేశ్వర క్షేత్రాల రూపు రేఖలను మారుస్తూ భక్తులకు అనుగు ణంగా ఏర్పాట్లు జరుగుతున్నాయన్నారు. కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ కృష్ణారెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు రవీందర్, సర్పంచ్ యాతం శ్రీను, ఉప సర్పంచ్ శ్రీను, మోహన్‌రెడ్డి, జగజీవన రెడ్డి, రామకృష్ణ, పెద్ది రాజు తదితరులు ఉన్నారు.



## వనపర్తి బిజేపీ అభ్యర్థిగా రామన్న, వెంకటేశ్వర్ రెడ్డి

**వనపర్తి క్రైం, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త :** రాష్ట్ర బీజేపీ పార్టీ కార్యాలయంలో వనపర్తి నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా జిల్లా ఉపాధ్యక్షు డు రామన్న వెంకటేశ్వర్ రెడ్డి ఆదివారం దర ఖాస్తు చేసుకున్నారు. జిసుభాష్ చందర్ మా జీ డిప్యూటీ మేయర్ కమిటీ మెంబర్ కు త మ దరఖాస్తు పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ సి ద్ధాంతం కోసం నిత్యం 29 ఏండ్లుగా పార్టీ లో పని చేస్తునన్నారు.1994 లో బీజేపీ పా ర్టీలో చేరినప్పటీ నుంచి నియోజకవర్గంలో పల్లె పల్లెకు పార్టీ సిద్దాంతాలు,బీజేపీ ప్రభు త్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజల సమస్యలపై పోరాడానిని తెలిపారు.అనునిత్యం ప్రజా సమస్యల పై పోరాటం చేస్తూ తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర సోషించనన్నారు.సకలజనుల సమ్మె,ఆర్టీసీ ఉద్యమంలో సమర్ధవంతంగా బాధ్యతలు నిర్వర్తిచనాన్ని పేర్కొన్నారు.బిజెపి పార్టీ ఇచ్చిన ప్రతి కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో పని చేసి అందరి మన్ననలు పొందానని చెప్పారు.ప్రస్తుతం శ్రీరంగాపూర్ మండల బిజెపి ఇన్చార్జిగా,వనపర్తి జిల్లా మన్ కీ బాత్ ఇంచార్జీగా కొనసాగుతున్నానని తెలిపారు.పార్టీ నాకు ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.



## వ్యవసాయశాఖ అధికారుల పర్యవేక్షణ లేదు..

**మహ్మదాబాద్, సెప్టెంబరు 10 ప్రభాతవార్త :** మండల పరిధిలోని ఫర్టిలైజర్ షాపుల్లో రైతులకు యూరియా ఇవ్వడం లేద న్న విషయం రైతుల ద్వారా తెలుసుకున్న బిజెపి మండ ల నాయకులు స్థానిక షాపు ల్లోకి వెళ్లి విషయం అడగ్గా షాపు యజమాని రైతులపై దురుసుగా ప్రవర్తించి యూ రియా లేదు యూరియా కావాలంటే మేము ఇచ్చే ప్రత్యేక మందులు కూడా తీసుకోవాలని రైతుల వద్ద బలవంతపు వ్యాపారం చేస్తూ డబ్బులు దండుకుంటున్నారు. యూరియా బస్తా 266 రూపాయలు ఉండగా 300లపై చిలుకు ధరలకు విక్రయిస్తున్నారు. బిజెపి మండల అధ్యక్షుడు కృష్ణ మాట్లాడుతూ నరెంద్రమోడీ రైతులకు లక్షల కోట్ల రూపాయల సబ్సిడి ఇస్తుంటే దళారులు సొమ్ము చేసుకుంటున్నారని అన్నారు. ఏ లాభం లేకున్నా నలుగురికి అన్నంపెట్టే రైతన్నను మోసం చేస్తున్నారని అన్నారు. జిల్లాలో అన్ని ఫర్టిలైజర్ కేంద్రాల్లో నరెంద్ర మోడీని రైతులకు ఇస్తున్నా సబ్సిడి ఎరువుల గూర్చి హోర్డింగ్‌లు పెడితే కొందరు బిఆర్ఎస్ సానుభూతిపరులు తీశారు. అధికారుల పర్యవేక్షణ లేకపోవడం వల్ల రైతులు మోసపోతున్నారు. ముఖ్యంగా వరిధాన్యం కొనుగోలు చేసే సొసైటీ ఆధ్వర్యంలో రైతులకు ఎరువులు అందించాలని కోరారు.



# వీరనారి చాకలి ఐలమ్మ ఆశయాల సాధన కోసం ఉద్యమిస్తాం..!



నివాళులర్పిస్తున్న ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు



చాకలి ఐలమ్మ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

**వీరవనిత చాకలి ఐలమ్మ...**

**-ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు**

**అచ్చంపేట, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:**తెలంగాణ వీరవనిత చాకలి ఐలమ్మ అని ప్రభుత్వ విఫ్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పేర్కొన్నారు. చాకలి ఐలమ్మ 38వ వర్థంతి సందర్భంగా ఆదివారం అచ్చంపేట పట్టణంలోని బస్టాండ్ సమీపంలోని ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తొలి భూ పోరటానికి నాంది పలికిన వీర వనిత, సా మాజిక, ఆధునిక పరిణామానికి ధైర్యశాలి చాకలి ఐలమ్మ అని ఆయ న కొనియాడారు. బహుజన వర్గాల స్ఫూర్తి ప్రధాత, మహిళా చైత న్యానికి ప్రతీకగా ఐలమ్మ నిలిచారని ఆయన కొనియాడారు. కార్యక్ర మంలో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు పోకల మనో హర్, మున్సిపల్ చైర్మన్ నర్సింహ్మాగౌడ్, మాజీ చైర్మన్ తులసీ రాంనాయక్, పట్టణ అధ్యక్షులు రమేష్ తదితరులు ఉన్నారు.

**వంగూరులో....** వంగూరు మండలం రంగాపూర్ గ్రామంలో చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమానికి తెలంగాణ రజక వృత్తిదారుల సం ఘం మేకల కృష్ణయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఉపాధ్యక్షులు అంకు సురేందర్ పాల్గొని చాకలి ఐలమ్మ స్మారక భవనానికి భూమి పూజ చేశారు. చాకలి ఐలమ్మ నూతన విగ్రహానికి భూమి పూజ నిర్వహించారు. కా ర్యక్రమంలో సర్పంచ్ చింత ఝాన్సీ, వైస్ ఎంపీపీ సంధ్యా నర్సిం హ్మారెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ ఆనంద్‌రెడ్డి, గ్రామ సెక్రటరి శ్రీనివా స్, ఉప సర్పంచ్ రాజు, వార్డు సభ్యులు నాగరాజు, మల్లయ్య, లక్ష్మ య్య,సీపీఎం నాయకులు ఆంజనేయులు, నాగయ్య, రజక సంఘం అధ్యక్షులు బొందయ్య, ప్రధాన కార్యదర్శి జంగయ్య,పాండు, జంగ య్య, బాలరాజు, బాలస్వామి తదితరులు ఉన్నారు.

**సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో..**

**వీపనగండ్ల , సెప్టెంబర్ 11,ప్రభాతవార్త :** వీపనగండ్ల మండల కేం ద్రంలోని బస్టాండ్ కూడలి దగ్గర సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట ఉద్యమకారురా లు వీరనారి చాకలి ఐలమ్మ 38 వ వర్ధంతి కార్యక్రమం నిర్వహిం చడం జరిగింది.ఈ సందర్భంగా చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూల మాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా బాల్ రెడ్డి మాట్లా డుతూ,చాకలి ఐలమ్మ 1895 సెప్టెంబర్ 26న వరంగల్ జిల్లాలో జన్మించారని, 1940 సంవత్సరంలో తెలంగాణలో భూస్వామ్య వ్యతిరేక రైతాంగ పోరాట నిర్మాణంలో ప్రధాన పాత్ర పోషించారని అందుకే ఐలమ్మ వీరానారీమని అయ్యారని అన్నారు.అదేవిధంగా తెలంగాణ బహుజన చైతన్యానికి మహిళా శక్తికి ప్రతీక చిట్యాల (చా కలి) ఐలమ్మ అని భూమికోసం, భుక్తి కోసం,వెట్టి చాకిరి విముక్తి కో సం, ప్రజల నుండి పన్నులను పీడించి వసూలు చేసే పెత్తందారి భూస్వాముల,దొరల గుండెలలో భయం పుట్టించిందని అన్నారు.ని జాం నవాబుకు వ్యతిరేకంగా నిజాం సైన్యాన్ని పరిగెత్తించిన అగ్ని కనిక చాకలి ఐలమ్మ అని,సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలను సెప్టెంబర్ 10 నుండి 17 వ తారీకు వరకు గ్రామ గ్రామాల్లో నిర్వ హిస్తామని, తెలంగాణ సాయుధ పోరాటంలో ప్రాణాలను పోగొట్టు కున్న అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ వాస్తవ సంఘటనలను ప్ర జలకు వివరిస్తామని వారు అన్నారు.ఐలమ్మ పోరాటం అందరికీ స్ఫూర్తిదాయకమని,నేటితరం ఐలమ్మ ఆశయాల కోసం ఉద్యమించా లని ఈ సందర్భంగా అన్నారు.వర్ధంతి కార్యక్రమంలో రజక సంఘం నాయకులు గోపి గ్రామ రైతులు ఎస్ వెంకట స్వామి, ఎస్ వెంకట య్య,ఆంజనేయులు,చిన్న ఉషన్న,క్యాతం కురుమయ్య,నాగన్న ,నర సింహ,రాముడు,సిపిఎం నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

**మహిళా లోకానికి ఐలమ్మ ఆదర్శ ప్రాయం : సిపిఐ**

**పానగల్,సెప్టెంబర్ 10,ప్రభాతవార్త :** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అయిలమ్మ చరిత్ర అజరామరమని,నేటితరం ఆమె పో రాటాన్ని ఆదర్శంగా తీసుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు కే శ్రీరామ్,సిపిఐ మండల కార్యద ర్శి డంగు కుర్మయ్య కొనియాడారు.ఆదివారం మండల పరిధిలోని కేతేపల్లి లో సిపిఐ ఆధ్వర్యంలో ఐలమ్మ 38వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించా రు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్షరాలు నేర్వని ఐలమ్మ ప్రజల కోసం నాడు తుపాకీ పట్టిందని,ఆమె ఆశయం ఎంతో గొప్ప దన్నారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఆ పోరాటాన్ని నేటి తరం, ముఖ్యంగా మహిళలోకం స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపుని చ్చారు. భూస్వాములు తన కుటుంబాన్ని హత్య చేసినా, తనపై అ త్యాచారం జరిగినా వెనకడుగు వేయని ఆమె గుండె ధైర్యం గొప్ప దన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ,ఏఐటీయూసీ,ఏఐవైఎఫ్ నాయకు లు చిన్న నారాయణ,సంతోష్,కాకం కాశన్న,కుర్వ హనుమంతు, అంజి, మాల కుర్మయ్య, రామాంజనేయులు,చాకలి వెంకటస్వామి, మద్దిలేటి,బొక్కలమ్మ,శ్రీనివాసులు,హుస్సేన్,మాల చెన్నయ్య తది తరులు పాల్గొన్నారు.

**చాకలి ఐలమ్మకు నివాలర్పించిన నాయకులు**

**వనపర్తి క్రైం,సెప్టెంబర్ 10,ప్రభాతవార్త:** చిట్యాల ఐలమ్మ 38వ వర్ధంతిని పురస్కరించుకుని ఆదివారం పలువురు ప్రముఖులు, నా యకులు ఆమె చిత్ర పటానికి, విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.తెలంగాణ సాయుధ పోరాటంలో తాడిత,పీడత ప్రజల విముక్తి కోసం పోరాడిన వీరనారని కొనియాడారు.చాకలి ఐలమ్మ ఆశయాలను సాధించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీ ఎం జిల్లా కార్యదర్శి ఎండి.జబ్బార్,ఐక్యవేధిక జిల్లా అధ్యక్షుడు సతీ ష్ యాదవ్,ప్రజా గాయకుడు రాజారం ప్రకాష్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**ఖిల్లాలో ఘనంగా ఐలమ్మ 38వ వర్ధంతి..**

**ఖిల్లా ఘనపురం,సెప్టెంబర్ 10,ప్రభాతవార్త :** ఖిల్లా ఘనాపురం మండల కేంద్రం లోని స్థానిక బస్టండ్ ఆవరణలో తెలంగాణ వీరనరి చాకలి చిట్యాల ఐలమ్మ 38 వ వర్ధంతి వేడుకలు స్థానిక బస్టాండ్ ఆవరణలో రజక సంగం జిల్లా అధ్యక్షులు దేవరకొండ విజయ్ ఆధ్వ ర్యంలో ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నిర్వహించా రు.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు విజయ్ మాట్లాడుతూ చాకలి చిట్యాల ఐలమ్మ తన జీవితం తెరచిన పుస్తకం లాంటిది వెట్టి చాకిరీ విముక్తి కోసం తన జీవితం పరవోశారు మహిళా తలుచుకుంటే సాధించేది ఏమిలేదని ఐలమ్మ నిరూపించారు.యావత్తు శ్రీ జాతికి ఆదర్శ మహిళ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు ఆయన తరువాత ముఖ్య మంత్రి కేసీఆర్ ఐలమ్మకు తెలంగాణ విరానారి బిరుదును ఇవ్వడం జరిగింది.అలాగే ఐలమ్మ వర్దంతి జయంతి వేడుకలను ప్రభుత్వం అధికారకంగా నిర్వహిస్తున్నందుకు రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు విజయ రాజ్ గోపాల్ గణేష్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

**కొనసాగుతున్న సమగ్ర శిక్షకాంట్రాక్టు ఉద్యోగుల సంఘం రిలే దీక్షలు**

**నారాయణపేట ప్రతినిధి, సెప్టెంబరు 10 ప్రభాతవార్త :** సమగ్ర శిక్ష లో పని చేస్తున్న ఉద్యోగులందరిని విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యు లర్ చేయాలని నారాయణపేట మున్సిపల్ పార్కు ధర్నా సెంటర్ దగ్గర చేస్తున్న దీక్షలు నేటితో 6వ రోజుకు చేరుకుంది. ఆదివారం కళ్లకు గంతలు కట్టుకుని నిరసన తెలిపారు. నేడు తెలంగాణ సాయు ధ పోరాటాల వీరవనిత చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఆమెకు నివాళులర్పించారు. ఐలమ్మ చిత్రపటానికి వినతి పత్రం సమర్పించా రు. ఈసందర్భంగా జెఏసి నాయకులు మాట్లాడుతూ ప్రభుత్వం ఇప్పటికైనా మా సమస్యలు పరిష్కరించాలని ఐలమ్మ పోరాట స్ఫూర్తితో రేపటి నుండి ఉద్యమం తీవ్రరూపం చేస్తామని తెలిపారు. రేపటిలోగా ప్రభుత్వం నుండి సానుకూలమైన నిర్ణయం రాకపోతే రాష్ట్ర కమిటి నిర్ణయం మేరకు సమ్మెకు వెళ్తామని కావున సమగ్ర శిక్ష ఉద్యోగులు సిద్ధంగా ఉండి ఎవరు కూడా విధులలోకి వెళ్లకుండా సమ్మెను ఉధృతం చేస్తామని అన్నారు. ఇప్పటికైనా కరుణించి మ మ్మల్ని విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా జెఏసి అధ్యక్షులు ఎల్లగౌడ్, ప్రధాన కార్యదర్శి అల్తాఫ్ హుస్సేన్, నాయకులు పి. రాజు, సురేష్, ధర్మారెడ్డి, మ ధు, సుగుణ, అరుణ, వరలక్ష్మి, వనిత, రాజేశ్వరి, యుగంధర్‌రెడ్డి, నవీన్‌లు పాల్గొన్నారు.

**ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు..**

**కల్వకుర్తి, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త:**తెలంగాణ వీరనారి, చాకలి ఐలమ్మ 38వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కల్వకు ర్తి పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు బీసీ సబ్‌ప్లాన్ సాధన కమిటీ ఆధ్వర్యంలో ఆమె చిత్రపటానికి బీఆర్ఎస్ పార్టీ నా యకులు బృంగి ఆనంద్‌కుమార్ ముఖ్య అతిథిగా హాజరై పూలమాల లు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాకలి ఐలమ్మ పెత్తందార్లకు వ్యతిరేకంగా అనాడే పోరాటం చేసి ఎం తో మందికి స్ఫూర్తిదాయకంగా నిలిచిందన్నారు. ఆమె జీవిత చరిత్ర ను ఈనాటి సమాజానికి తెలియజేసే విధంగా మనందరం ఆమె పేరి ట వివిధ కార్యక్రమాలు చేపట్టాలని, ఆమె చరిత్రను పాఠ్య పుస్తకా ల్లో ముద్రించాల్సిన అవసరం ఉందని, భావి తరాలకు ఆదర్శంగా నిలిచిన మహిళను మహిళలందరు ఆదర్శంగా తీసుకొని వారికి జరిగే అన్యాయాలను ఎదురించాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. భూ మి కోసం, ముక్తి కోసం, పీడిత వర్గాల కోసం పోరాటం చేసి తెలం గాణ సాధన ఉద్యమంలో సైరన్ పూరించిన పోరాట స్ఫూర్తి ప్రధాత చాకలి ఐలమ్మ అని పలువురు పేర్కొన్నారు. కల్వకుర్తి పట్టణంలో త్వరలో జరగబోయే చాకలి ఐలమ్మ విగ్రహానికి తమ వంతు సహా య సహకారాలు అందిస్తామన్నారు. కార్యక్రమంలో నాయకులు మేకల రాజేందర్, రాఘవేందర్‌గౌడ్, సదానందంగౌడ్, బోజిరెడ్డి, గో పాల్, రమేష్‌చారి, ఆంజనేయులు, శ్రీకాంత్‌రెడ్డి, రవి, రజక సం ఘం అధ్యక్షులు మొగిలి శ్రీనివాసులు, విజయ్, పర్వతాలు, రాజు తదితరులు ఉన్నారు.

**సబ్బండ వర్గాల ఆత్మగౌరవానికి**

**మహిళా చైతన్యానికి ప్రతీక చాకలి ఐలమ్మ**

**-నాగర్‌కర్నూల్ మున్సిపల్ చైర్మన్ కల్పన భాస్కర్‌గౌడ్**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:**చాకలి ఐలమ్మ ధైర్యం, తెగువ చూపుతూ అనాటి దేశ్ ముఖులు, రజాకారుల గుండె ల్లో భయం పుట్టించిందని నాగర్‌కర్నూల్ మున్సిపల్ చైర్మన్ కల్పన భాస్కర్‌గౌడ్ అన్నారు. ఒక వైపు సాయుధ పోరాటం చేస్తూనే, మరోవైపు అమ్మలాగా ఉద్యమకారులకు అన్నం పెట్టి ఆదరించిన మహనీయురాలని ఆమె పేర్కొన్నారు. ఆదివారం చాకలి ఐలమ్మ 38వ వర్ధంతి సందర్భంగా నాగర్‌కర్నూల్ సమీకృత కలెక్టరేట్‌లో జిల్లా వెనుకబడిన తరగుతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిం చిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నాగర్‌కర్నూల్ మున్సిపల్ చైర్మన్ కల్పన భాస్కర్‌గౌడ్ హాజరై చాకలి ఐలమ్మ చిత్రపటానికి ఆమె పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐలమ్మ పోరాట స్ఫూర్తిని గుర్తు చేసుకుంటూ నినా దాలు చేశారు. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు ఐలమ్మ వర్ధంతిని ప్రభుత్వ పరంగా నిర్వహిస్తున్నందుకు సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి శ్రీధర్, రాష్ట్ర మరియు జిల్లా రజకసంఘాల నాయకులు, అధికారులు తదితరులు ఉన్నారు.





పూలమాల వేస్తున్న సిపిఎం మండల ప్రధాన కార్యదర్శి బాల్ రెడ్డి



ఐలమ్మ విగ్రహానికి నివాళులర్పిస్తున్న సిపిఐ నాయకులు



చాకలి ఐలమ్మ చిత్రపటానికి వినతి పత్రం సమర్పిస్తున్న దృశ్యం

# మన్యంకొండలో ఘనంగా స్వామివారి శేషవాహనసేవ..!

### - ఘనంగా ఉట్ల మహోత్సవం.. - అలంకరరణలో దర్శనమిచ్చిన స్వామివారు

**దేవరకద్ర,సెప్టెంబరు 10 ప్రభాతవార్త:** జిల్లాలోని పేరెన్నికగన్న మ న్యంకొండ శ్రీ లక్ష్మీవెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం రాత్రి స్వామివారి శేషవాహనసేవ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిం చారు. ప్రతి శనివారం రాత్రి స్వామివారి తిరుచ్చిసేవ కార్యక్రమాన్ని సాంప్రదాయరీతిలో నిర్వహిస్తారు. శ్రావణమాసాన్ని పురస్కరించు కోని ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం గర్భగుడి నుండి దేవస్థానం ముందున్న రథ మండపం వరకు ఈ సేవ నిర్వహించారు. పురోహితుల వేధమంత్రాలు,భక్తుల హరినా మశ్చరణ,కాగడాల వెలుతురులో స్వామివారి సేవ ముందుకు కది లింది. ఈ సేవను చూసి భుక్తులు భక్తిపారవశ్యంతో పులకరించిపో యారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు,అర్చన లు,తదితర పూజలను నిర్వహించారు. అనంతరం స్వామి వారిని మళ్ళి గర్భగుడిలోకి తీసుకెళ్ళారు. అక్కడ వివిద పూజలను నిర్వ హించారు. ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు నిర్వహించారు.

**ఘనంగా ఉట్ల మహోత్సవం..** మన్యంకొండ శ్రీ లక్ష్మీవెంకటేశ్వం స్వామి దేవస్థానంలో శనివారం రాత్రి ఉట్ల మహోత్సవాన్ని అంగరం గ వైభవంగా నిర్వహించారు. ప్రతి ఏడాది శ్రీ కృష్ణాష్టమి రోజు ఈ వేడుకలను ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. అం దులో భాగంగానే ఈ పర్వదిన వేడుకలను సాంప్రదాయ రీతిలో ని ర్వహించారు. ఈ సందర్భంగా దేవస్థానం గర్భగుడి నుండి దేవస్థా నం ముందున్న రథ మండపం వరకు శేషవాహనంపై స్వామి వారిని ఊరేగింపుగా తీసుకవచ్చారు. పురోహితుల వేధమంత్రాలు,భక్తుల హరినామశ్చరణ,కాగడాల వెలుతురులో స్వామివారి సేవ ముందుకు కదిలింది. ఈ సేవను చూసి భక్తులు భక్తిపారవశ్యంతో పులకరించిపో యారు. అనంతరం ఉట్ల మహోత్సవాన్ని నిర్వహించారు. ఉట్లను కొట్టడానికి భక్తులు పోటీ ప డ్డారు. ఈ కార్యక్రమంలో వి విధ ప్రాంతా లనుండి భక్తు లు మన్యంకొండకు అధికసం ఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు, అర్చన లు, తదితర పూజలను నిర్వ హించారు. అనంతరం స్వా మి వారిని మళ్ళి గర్భగు డిలోకి తీసుకెళ్ళారు. అక్కడ వివిద పూజల ను నిర్వహించారు. ప్రత్యే క అభిషేకాలు,అర్చనలు నిర్వహించారు.



మన్యంకొండలో స్వామి వారికి హారతి ఇస్తున్న అళహరి మధుసూధన్‌కుమార్





మన్యంకొండలో ఉట్లు కొడుతున్న భక్తులు

**అలంకరణలో దర్శనమిచ్చిన స్వామివారు..**

మన్యంకొండలో శేషవాహనసేవ సందర్భంగా స్వామి వారు శేషవా హనంపై ఊరేగుతూ అలంకరణలో భక్త కోటికి దర్శనమిచ్చారు. రకరకాల పూలు,బంగారు ఆభరణాలతో స్వామివారిని అలంకరించా రు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి భక్తులు మన్యంకొం డకు అధిక సంఖ్యలో తరలివచ్చారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్,అళహరి రామకృష్ణ,ఈఓ శ్రీని వాసరాజు, ప్రధాన పూజారులు రాజేశ్,నరసింహ్మయ్య,పర్యవేక్షకుడు నిత్యానందచారి,పాలకమండలి సభ్యులు,సిబ్బంది సుదర్శన్,నారా యణరెడ్డి తదితరులు పాల్గొన్నారు.తెలిపారు.

## వీరవనిత చాకలి ఐలమ్మ..!

**మొదటి పేజీ తరువాయి భాగం..**

ప్రవర్తించడం, బడుగు, బలహీన వర్గాల పేదలు పండించిన పంటలను గొర్రెలు, చేపలు వంటి వాటిని ఎత్తుకెళ్లడం, దాడులు చేసి అత్యాచారాలు చేయడం వంటివాటికి ఎదురునిలిచి ఎదురుదాడి చేసి కొట్లాడిన మహా నాయకురాలని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రం చాకలి ఐలమ్మ వారి వంటి మహనీయుల స్ఫూర్తితో వచ్చిందని, చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో కొండా లక్ష్మణ్ బాపూజీ, సురవరం ప్రతాప్‌రెడ్డి, సర్దార్ సర్వాయి పాపన్న, పండగ సాయన్న, బసవేశ్వరుడు వంటి మహనీయుల విగ్రహాలను గ్రీన్ బెల్టులో ఏర్పాటు చేసుకున్నామని, వారందరి స్ఫూర్తితో జిల్లా ప్రజలు ముందుకు నడిచేందుకు ఇది ఒక గొప్ప అవకాశం అన్నారు. త్వరలోనే గ్రీన్ బెల్ట్‌లో సేవాలాల్ మహరాజ్ విగ్రహాన్ని భగీరథ మహర్షి విగ్రహాలను సైతం ఏర్పాటు చేస్తామని రెండు కోట్ల 50 లక్షల రూపాయలతో గ్రీన్‌బెల్టు మొత్తాన్ని సుందరీకరించనున్నామని తెలిపారు. జిల్లాలోని రజకుల కోసం కోటి రూపాయలతో అధునాతన వాషింగ్ మిషన్లను, డ్రైయర్లను ఏర్పాటు చేశామని, అవసరమైతే మరో నాలుగైదు యూనిట్లు ఏర్పాటు చేసేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. అలాగే ఇండ్లు లేని 30 మంది రజకులకు, 25 మంది నాయి బ్రాహ్మణులకు, 135 మంది చర్మకారులకు డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు ఇవ్వడం జరిగిందని తెలిపారు. అంతేకాక ఇస్త్రీ షాపులు నిర్వహించుకునే రజకులకు 250 యూనిట్ల వరకు ఎలాంటి విద్యుత్ బిల్లు చెల్లించాల్సిన అవసరం లేకుండా రాయితీ ఇవ్వడం జరిగిందని, అదేవిధంగా సెలూన్లు నిర్వహించుకునే నాయి బ్రాహ్మణులకు 250 యూనిట్ల వరకు రాయితీని ప్రభుత్వం ఇచ్చిందని తెలిపారు. దేశానికి అన్నంపెట్టే స్థాయికి ఉమ్మడి పాలమూరు జిల్లా ఎదిగిందని, పాలమూరు రంగారెడ్డి కింద ఎకరా భూమి వదలకుండా సాగునీటిని ఇస్తామని, భవిష్యత్తులో బ్రతకడానికి మహబూబ్‌నగర్‌కు వచ్చేలా చేస్తామని మంత్రి తెలిపారు. జిల్లా పరిషత్ ఛైర్‌పర్సన్ స్వర్ణసుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ భూమి,భుక్తి కోసం పేద ప్రజల కోసం పోరాడిన ధీరవనిత చాకలి ఐలమ్మ అని అన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత అన్ని కులాలకు గౌరవం ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. రజకసంఘం జిల్లా అధ్యక్షులు పురుషోత్తం మాట్లాడారు. జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు రాజేశ్వర్‌గౌడ్, మున్సిపల్ ఛైర్మన్ కెసి నర్సింలు, ముడా ఛైర్మన్ గంజి వెంకన్న, నవకాంత్, పట్టణ రజక సంఘం అధ్యక్షులు మల్లేష్, బెక్కెం జనార్ధన్, కౌన్సిలర్లు, బిసి సంక్షేమశాఖ అధికారులు, మున్సిపల్ ఇంజనీర్ బెంజమిన్, గోవర్ధన్ తదితరులు కార్యక్రమానికి హాజరయ్యారు.

## ఘనంగా బోనాలు...

**వెల్దండ, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:** కల్వకుర్తి మండల పరిధిలోని తాండ్ర గ్రామంలో శుక్ర, శని వారాల్లో భోనాల పండుగను గ్రామ సర్పంచ్ బోల్లె సుశీల ఈశ్వర్ ఆధ్వర్యంలో గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. డప్పు మేళాల మధ్య బోనాల ఊరేగింపులో పోతురాజుల విన్యాసాలు ఆకట్టుకున్నాయి. వివిధ పూలతో అలంకరించిన బోనం కుండలను మహిళలు, యువతలు నెత్తిన పెట్టుకొని ఊరేగింపుగా పోచమ్మ ఆలయానికి చేరుకొని ప్రదిక్షణలు చేసి అమ్మవారికి నైవేద్యాలను సమర్పించారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ మణెమ్మ, మైబుయాదవ్, ఎంపీటీసీ ఎల్లమ్మ, పీఎసీఎస్ సభ్యులు నిరంజన్, వార్డు సభ్యులు బాలకృష్ణయ్య, జ్యోతి, శ్రీనివాస్‌యాదవ్, పద్మ, ఆంజనేయులు, లక్ష్మయ్య, వెంకటయ్య, కిష్టయ్య, మల్లయ్య, పరుశరాములు, ఉస్మాన్, ఖాజా, యాఖుబ్, బొట్టె శ్రీనివాసులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

## ఊర్కొండ మండల నూతన ప్రెస్‌క్లబ్ కమిటీ ఎన్నిక..

**ఊర్కొండ, సెప్టెంబర్ 10 ప్రభాతవార్త:** ఊర్కొండ మండల నూతన ప్రెస్‌క్లబ్ కమిటీ అధ్యక్షులుగా మేకల సందీప్‌కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం ఊర్కొండపేట ఆంజనేయస్వామి సన్నిధిలో మండల ప్రెస్‌క్లబ్ కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా ఎండీ.అమీర్, పి.జంగయ్య, ప్రధాన కార్యదర్శిగా యం.డి.యూసుఫ్, కార్యదర్శులుగా పి.భాస్కర్, ఎస్‌కే. జహంగీర్‌బాబా, కోశాధికారిగా ఎ.అశోక్‌రెడ్డి, కార్యవర్గ సభ్యులుగా ఎ.మహేష్‌గౌడ్, బి.జంగయ్య, ఎండీ. ఇబ్రహీం, వెంకటేష్, జహీర్, రహీమ్, జీ.ప్రశాంత్, రాజు, గౌరవ సలహాదారులుగా ఎ.రాజిరెడ్డి, ఎం.ఎ. జబ్బార్, జీ.వరప్రసాద్, సీహెచ్. వివేక్‌గౌడ్‌లను ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్ష కార్యదర్శులు, ఉపాధ్యక్షులును శాలువాలుతో ఘనంగా సన్మానించారు.

## ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో భారీగా చేరికలు..

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్‌ఎస్‌లోకి నిరంతరంగా వలసలు కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా పాతబజార్ 22వ వార్డు నుంచి జీనురాల దాముతోపాటు 30మంది, 6వ వార్డు శ్రీనుతో సహా 40మంది ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉంటుందని, ప్రభుత్వం పథకాలను ఎప్పటి కప్పుడు క్షేత్ర స్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. పార్టీ అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ పాటుపడాలని సూచించారు.

## ధీరవనిత చాకలి ఐలమ్మ..

**చిన్నచింతకుంట, సెప్టెంబరు 10 ప్రభాతవార్త :** తెలంగాణ సాయుధ పోరాటంలో తన తెగువను చూపిన వీరవనిత చాకలి ఐలమ్మ అంటూ భారత రాష్ట్ర సమితి మండల అధ్యక్షులు కోటరాము కొనియాడారు. ఆదివారం మండలంలోని పర్దీపూర్ గ్రామంలో చాకలి ఐలమ్మ వర్థంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. భూమి,భుక్తి కోసం అలుపెరగని పోరాటం చేసిన వీర వనిత చాకలి ఐలమ్మ మహిళలకు స్ఫూర్తి అని తెలిపారు. కార్యక్రమంలో కాంతయ్య, చాకలిశంకర్, చాకలిబుచ్చన్న, చాకలి మైబు, చాకలి రాజు, చాకలి మహేందర్, జయకృష్ణ, బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు బైనికాల్ రాజు, సతీష్, చెన్నప్ప, దేవా, నర్సింహా, వెంకటేష్ పాల్గొన్నారు.

## వీరనారి చాకలి ఐలమ్మను స్ఫూర్తిని తీసుకోవాలి..

**మాజీ జడ్పీటిసి మాకం తిరుపతయ్య**

**లింగాల, సెప్టెంబరు 10 ప్రభాతవార్త :** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మను స్ఫూర్తిగా తీసుకుని ముందుకు నడవాలని మాజీ జడ్పీటిసి మాకం తిరుపతయ్య అన్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ఏకలవ్య కూడలిలో రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 38వ వర్థంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా ఆమె చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా మాజీ జడ్పీటిసి మాకం తిరుపతయ్య మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో అలుపెరగని పోరు చేసిన వీర వనిత చాకలి ఐలమ్మ అంటూ కొనియాడారు. కార్యక్రమంలో సర్పంచ్ కోనేటి తిరుపతయ్య, రజక సంఘం అధ్యక్షులు ఆగాడిగౌరయ్య, బాలచంద్రయ్య, ఆగాడిమల్లయ్య, సంతోష్, రాజు, నర్సింహ, లక్ష్మయ్య పాల్గొన్నారు.

## కళ్యాణ్‌లక్ష్మి చెక్కులను అందించిన మంత్రి నిరంజన్‌రెడ్డి

**మూసాపేట, సెప్టెంబరు 10 ప్రభాతవార్త :** కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను మంత్రి నిరంజన్‌రెడ్డి అందజేశారు. మూసాపేట మండల పరిధిలోని మహ్మద్ హుస్సేన్‌పల్లి గ్రామానికి చెందిన నలుగురు లబ్దిదారులకు కళ్యాణలక్ష్మి చెక్కు ఒక లబ్దిదారుడికి, షాదీ ముబారక్ చెక్కును వనపర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి ఆదివారం లబ్దిదారులకు అందజేశారు. అనంతరం మహ్మద్ హుస్సేన్‌పల్లి గ్రామానికి గృహలక్ష్మి పథకం ద్వారా 25 ఇండ్లను మంజూరు చేశారు. త్వరలోనే ప్రొసీడింగ్‌లను అందజేస్తామని మంత్రి నిరంజన్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ నిర్మల కాశీనాథ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ అభివృద్ధి కోసం సహకరించాలి..

**ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి**

**కోయిల్‌కొండ, సెప్టెంబరు 10 ప్రభాతవార్త :** నారాయణపేట నియోజకవర్గ అభివృద్ధి కోసం సహకరించాలని ఆత్మీయ సమ్మేళనంలో నారాయణపేట ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. నారాయణపేట నియోజకవర్గం నుంచి బతుకు దెరువు కోసం హైదరాబాద్ వలస వెళ్లిన వారితో ఆదివారం హైదరాబాద్‌లోని రాంనగర్ జామై ఉస్మానియా గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సమ్మేళనానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కరివెన రిజర్వాయర్ ద్వారా కోయిల్‌కొండ మండలానికి, పేట నియోజకవర్గానికి సాగునీరు తెచ్చి పచ్చని పంటలు పండిచి కరువు కాటకాలను పూర్తిగా నిర్మూలించడం జరుగుతుందన్నారు. వలస వెళ్లి వారంతా తిరిగి తమ ప్రాంతాలకు చేరుకుని వ్యవసాయం పండగలా చేసుకోవచ్చని ఎమ్మెల్యే వలసవాదులకు హామీ ఇచ్చారు. ప్రతి చేతికి పని, ప్రతి చేనుకు నీరు కల్పించడమే నా ముందున్న లక్ష్యం అన్నారు. నారాయణపేట నియోజకవర్గం అభివృద్ధి కోసం వలసవాదులంతా ఒక్కటై అభివృద్ధికి సహకరించాలని ఎమ్మెల్యే ఈ సందర్భంగా సూచించారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరులు పేట టిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ సమన్వయకర్త ఎస్. రవిందర్‌రెడ్డి, జడ్పీటిసి విజయభాస్కర్‌రెడ్డి, కోయిల్‌కొండ సర్పంచ్, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బి. కృష్ణ, రాష్ట్ర టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు రాజేంద్రప్రసాద్‌గౌడ్, మండల సింగిల్ విండో ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా రైతు కమిటి సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు భీమ్‌రెడ్డి, మండల రైతు సమన్వయకర్త పల్లయ్య యాదవ్, వైస్ ఎంపిపి బి. కృష్ణ, ఎంపిటిసి రవికిరణ్‌కుమార్‌రెడ్డి, ఖాజీపూర్ సర్పంచ్ కల్పనా బచ్చిరెడ్డి, మోదీపూర్ సర్పంచ్ రవి పాల్గొన్నారు.

## ఓటరు నమోదులో బిఎల్‌ఓలు బాధ్యతగా పనిచేయాలి

**బిఎల్‌ఓల సమావేశంలో ఆర్డీఓ చంద్రకళ**

**ఇటిక్యాల, సెప్టెంబరు10 ప్రభాతవార్త:** మండలపరిధిలోని 49పోలింగ్ బూతులలో 18 సంవత్సరాలు నిండిన వారికి కొత్తగా ఓటరు నమోదు కార్యక్రమాన్ని సకాలంలో పూర్తి చేసుకోవాలని ఇందులో బిఎల్‌ఓలు బాధ్యతగా పనిచేయాలని ఆర్డీఓ చంద్రకళ ఆదేశించారు. ఆదివారం మండల పరిషత్ కార్యాలయంలో తహసిల్దార్ వెంకటేశ్వర్లు, డిప్యూటి తహసిల్దార్ నందిని, సీనియర్ అసిస్టెంట్ అజిత్, ఆర్ఐ సుదర్శన్‌రెడ్డి, జూనియర్‌అసిస్టెంట్ శోభారాణిలఆధ్వర్యంలో జరిగిన బిఎల్‌ఓల సమావేశానికి ఆర్డీఓ చంద్రకళ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్డీఓ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలు అలాగే జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఆదేశాల మేరకు సెప్టెంబర్ 1,2023 నాటికి 18 సంవత్సరాలు నిండిన వారిని కొత్తగా ఓటరు నమోదు చేయించాలని అర్హులైన వారిని గుర్తించి ఓటరుగా నమోదు చేయాలని అలాగే రోజువారిగి బిఎల్‌ఓలు యాప్‌లలో నమోదు చేస్తున్న ఓటర్ నమోదులను పూర్తి స్థాయిలో సమీక్షించుకోవాలని అంతేకాక చనిపోయిన వారి ఓట్లను జాగ్రత్తగా పరిశీలించి తొలగించాలని ఓటర్ల మార్పులు, చేర్పులు కూడా సక్రమంగా ఉండేలా చూసుకోవాలని ఆదేశించారు. ప్రతి ఓటరు లిస్టును తప్పులు లేకుండా చూసుకోవాలని బిఎల్‌ఓలను అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో అన్ని బూతుల బిఎల్‌ఓలు తదితరులు పాల్గొన్నారు.

# మహాశ్రేష్టం మట్టి గణపతి..!

**భారీగా మండపాలను ఏర్పాటు చేస్తున్న నిర్వాహకులు**
**వనపర్తి జిల్లాలో చవితి సండి నెలకొంది.ఈ నెల 18 నుంచి ప్రారంభమయ్యే వినాయక నవరాత్రులను పురస్కరించుకొని వినాయక మండపాలు రూపుదిద్దుకుంటున్నాయి,మండపాల ఏర్పాట్లలో ఉత్సవ కమిటీలు,యువత నిమగ్నమయ్యారు.ప్రతిష్ఠకు గణనాధులను తరలిస్తున్నారు.ప్లాస్టర్ ఆఫ్ పారిస్,రసాయనాలు,రంగులతో తయారు చేసిన ప్రతిమల కంటే మట్టి వినాయకులే శ్రేష్ఠమని వేద పండితులు,పర్యావరణ వేత్తలు,ప్రభుత్వాలు ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నాయి.**



మట్టితో తయారు చేసిన గణపతి ప్రతిమలు

**వనపర్తి క్రైం,సెప్టెంబర్ 10,ప్రభాతవార్త:** ఈనెల 18నుంచి ప్రారంభమయ్యే గణేశ్ ఉత్సవాలకు ప్రజలు సిద్దం అయ్యారు.ప్రతిమల కొనుగోళ్లు ఇప్పటికే మొదలుపెట్టారు.భారీ వినాయకులను ట్రాక్టర్లు,ట్రాలీల్లో రెండు రోజుల ముందుగానే తరలిస్తున్నారు.పిల్లలు, పెద్దలు ఇష్టంగా జరుపుకునే పండుగల్లో వినాయక చవితి మొదటిది.ఇప్పటికే వినాయకులను ప్రతిష్ఠించేందుకు మండపాలు,పందిళ్ల నిర్మాణాలు కొనసాగుతున్నాయి.మండపాల్లో ప్రతిష్ఠించే వినాయక విగ్రహాల విషయంలో పర్యావరణవేత్తలు ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.మట్టి విగ్రహాలను పెట్టాలని సూచిస్తున్నారు.ప్లాస్టర్ ఆఫ్ పారిస్ రంగులతో తయారు చేసే వినాయక విగ్రహాలు వద్దు.పర్యావరణ హితానికి మట్టి విగ్రహాలు ముద్దు.అంటూ అధికారులు స్వచ్ఛంద సంస్థలు, విద్యాసంస్థలు ప్రచారం చేస్తున్నాయి.వినాయక చవితి పండుగ మొదలు 9 రోజుల పాటు వినాయకులను పూజిస్తున్నాం.అయితే ఈ సంబరాలు వెనుక పర్యావరణానికి జరుగుతున్న నష్టాన్ని సైతం మనం గుర్తెరగాల్సి ఉంది.రంగుల వినాయకులను తయారీకి ప్లాస్టర్ ఆఫ్ పారిస్,ఇనుము,సింథటిక్ రంగులతో పాదరసం,క్రోమియం,సీసం లెడ్ ఆర్సానిక్ తదితర విషపూరిత రసాయనాలను వాడుతున్నారు. వీటితో జీవరాశులకు ప్రమాదం ఏర్పడుతుంది.

**ప్లాస్టర్ ఆఫ్ పారీసతో ప్రమాదం..**

వినాయకులను తయారు చేసే ప్లాస్టర్ ఆఫ్ పారిస్ నీటిలో కరగదు.

**మట్టి వినాయకులను పూజిద్దాం....**
**పర్యావరణాన్ని కాపాడుదాం**
**జిల్లాలో మొదలైన చవితి సందడి**
**గ్రామాలకు తరలుతున్న వినాయక ప్రతిమలు**

మట్టిలో కలవద్దు నిప్పుకూ దహనం కాదు,దీనిలో ముడిపదార్థం జిప్సం,చెరువుల్లో,ఇతర నీటి వనరుల్లో ఈ విగ్రహాలను వేస్తాం. వాటి తయారీలో వాడే హానికారక రసాయనాలతో డయేరియా, చర్మవ్యాధులు సోకే ప్రమాదం ఉంది.తగరంతో చర్మ వ్యాధులు వస్తాయి.చర్మం రంగు మారుతుంది.స్కిన్ క్యాన్సర్‌కు ఆస్కారం ఉంది,రసాయనాల నీటిని పొలాలకు మళ్లిస్తే భూసారం తగ్గి భూమి సహజ స్వరూపాన్ని కోల్పోతుంది.ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ప్రతిమలతో అన్ని ఇబ్బందులే..

**అన్నింటికీ మేలు..**

చవితి దగ్గరపడుతుండటతో విగ్రహాల కొనుగోళ్లు ఉపందుకున్నాయి. మట్టి ప్రతిమలతో ఎలాంటి హాని ఉండదు.ఇందులో సందేహానికి ఆస్కారం లేదు,ఖర్చు తక్కువే అవుతుంది,నీటిలో నిమజ్జనం తరువాత ప్రతిమల కరిగిపోతాయి.రసాయనాలతో చేసిన ప్రతిమలతో పోలిస్తే మట్టి ప్రతిమలను తక్కువే వాడుతున్నారు.ఎంత అవగాహన కల్పిస్తున్నా మట్టి ప్రతిమల మండపాలు ఐదు శాతానికి మించడం లేదు.మట్టి వినాయకులను బంకమట్టితో చేస్తారు.ఎలాంటి రంగులు పూయరు.దీంతో నీటి కాలుష్యం ఉండదు.నీటిలో కరుగుతాయి.మళ్లీ ఎరువుగా తయారవుతాయి.పెబ్బేరు పురపాలక పట్టణంలోని బ్రహ్మంగారి ఆలయంలో చిన్న ప్రతిమల 6 ఇంచులా ఎత్తు నుంచి 6 ఫీట్ల ఎత్తు ఉన్న విగ్రహాలను నిర్వాహకులు విక్రయిస్తున్నారు.చిన్న విగ్రహాలకు రూ.150,పెద్దవి రూ.14000 నుంచి రూ.15000 వరకు అమ్ముతున్నారు.మరింత సమాచారం కోసం నిర్వాహకులు వెంకటేశ్వర్లును 8520931991,9951554093 నెంబర్ల ద్వారా సంప్రదించండి.

# ఎన్నికల కోసమే పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు ప్రారంభం..

**ట్రయల్ రన్ పూర్తయితే ప్రాజెక్టు పూర్తయినట్టా**
**ఎన్నికలలో ఓట్లు దండుకోవడానికి**
**మరోసారి మోసానికి పాల్పడుతున్న కెసిఆర్**
**2018 ఎన్నికలలో తుమ్మిళ్ల ప్రాజెక్టును**
**ప్రారంభించి ఇప్పటికీ పనులు పూర్తి చేయలేదు**
**ప్రాజెక్టులలో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడిన కల్వకుంట్ల కుటుంబం**
**దళితబంధు బిసిబంధు మైనార్టీ బంధు**
**పేరుతో కమిషన్లు దండుకుంటున్న టిఆర్ఎస్ నాయకులు**
**విలేఖరుల సమావేశంలో బిఆర్ఎస్‌పై**
**విరుచుకుపడిన బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ**



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న డికె అరుణ

**గద్వాల ప్రతినిధి, సెప్టెంబరు 10 ప్రభాతవార్త :** ఎన్నికలలో లబ్ధి పొందడం కోసమే పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును ప్రారంభోత్సవం చేస్తున్నాడని ట్రయల్‌రన్ పూర్తయితే ప్రాజెక్టు పూర్తయినట్టా అని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ ప్రశ్నించారు. ఆదివారం గద్వాలలో విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. 2018 ఎన్నికల సందర్భంగా అలంపూర్ వద్ద అసంపూర్తిగా ఉన్న తుమ్మిళ్ల ప్రాజెక్టును ప్రారంభించి ఓట్లు దండుకుంటున్నారని ఎన్నికల తర్వాత ఒక్కరూపాయి కూడా ప్రాజెక్టుకు ఖర్చు చేయలేదని అన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు 40శాతం పనులు పూర్తి కాలేదని అలాంటి ప్రాజెక్టును ప్రారంభించి ఓట్లు దండుకోవాలని కెసిఆర్ చూస్తున్నాడని వివరించారు. పాలమూరు ప్రజలను మరోసారి మోసం చేయడానికి కెసిఆర్ ఆలోచిస్తున్నారని ఇది ప్రజలు గుర్తించాలని ఆమె కోరారు. జూరాల ప్రాజెక్టు నుంచి నీటిని తీసుకోవాల్సిన ప్రాజెక్టును శ్రీశైలం బ్యాక్ వాటర్‌కు మార్చాడని దీనివలన ఆంధ్ర ప్రాంతం వాళ్ల మోచేతి కింద ఉండాల్సిన పరిస్థితి ఎదురైందన్నారు. ఉమ్మడి పాలమూరు రంగారెడ్డి, వికారాబాద్, నల్గొండ జిల్లా రైతులు ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు.

జూరాల నుంచి తీసుకుని ఉంటే ప్రాజెక్టు పూర్తయి ఇప్పటికే ఆ భూములు సస్యశ్యామలం అయ్యేవని వివరించారు. కాళేశ్వరం పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు మిషన్ భగీరథ పనులలో వేల కోట్ల రూపాయలు కల్వకుంట్ల కుటుం బందోచుకుందని విమర్శించారు. ఆ డబ్బులతోనే ఎన్నికల్లో పెద్ద ఎత్తున ఖర్చు పెట్టి ఓట్లు దండుకోవాలని కెసిఆర్ చూస్తున్నాడని వివరించారు.

**దళితబంధుకు మూడు లక్షల కమిషన్...** దళితుల కోసం తీసుకువచ్చిన దళితబంధు పథకంలో ఎమ్మెల్యేలు, నాయకులు మూడు లక్షల కమిషన్ తీసుకుంటున్నారని విమర్శించారు. గద్వాల మండలం అనంతపురం గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకులు మూడు లక్షలు కావాలంటూ లబ్దిదారులతో మాట్లాడిన ఆడియో టేపును విలేఖరులకు వినిపించారు. బిసి మైనార్టీలకు ఇచ్చే లక్ష రూపాయల్లో కూడా 30 శాతం కమిషన్ తీసుకుంటున్నారని ఆరోపించారు. టిఆర్ఎస్ పార్టీ కండువా కప్పుకుంటేనే పథకాలు అంటూ భయపెడుతున్నారని ఇవి వాళ్ల ఇంటి నుంచి ఇచ్చే డబ్బు కాదనేది గుర్తుంచుకోవాలని వివరించారు. తెలంగాణలో వచ్చేది బిజెపి ప్రభుత్వమేనని వచ్చిన వెంటనే కల్వకుంట్ల మోసాలపై, అవినీతిపై ఎంక్వయిరీ చేసి ప్రతిపైసా కక్కిస్తామని హెచ్చరించారు. సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గడ్డం కృష్ణారెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ రామాంజనేయులు, జిల్లా ఉపాధ్యక్షుడు పూడూరు నరేంద్రరెడ్డి, ఓబిసి మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి నాగేంద్రయాదవ్ పాల్గొన్నారు.

# అబ్‌కి బార్ కిసాన్ సర్కార్..!

**ధూం ధాంగా యువజన సదస్సు**
**వేలాదిగా తరలివచ్చిన జడ్చర్ల నియోజకవర్గ బిఆర్ఎస్ యువ సైనికులు**
**హర్షధ్వానాలు, ఈలల మధ్య ఉత్సాహంగా సాగిన సభ**
**విజయోత్సవ సభను తలపించిన యువజన సదస్సు**
**11 సార్లు అవకాశం ఏం చేయని వాళ్లు ఒక్క అవకాశం ఇస్తే ఏం చేస్తారు**
**పనిచేసే ప్రభుత్వానికి మద్దతుగా నిలవండి**
**యువజన సదస్సులో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి**



యువజన సదస్సుకు హాజరైన నియోజకవర్గ యువకులు, పార్టీ శ్రేణులు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబరు 10 ప్రభాతవార్త :** బిఆర్ఎస్ పార్టీ జడ్చర్ల నియోజకవర్గ యువజన సదస్సు ధూంధాంగా సాగింది. వేలాది మంది యువకులు, పార్టీ శ్రేణులు తరలి రావడంతో సభ ప్రాంగణం సందడిగా మారింది. నియోజకవర్గంలోని ఆరు మండలాల నుంచి పార్టీ యువజన సంఘం అధ్యక్షుల ఆధ్వర్యంలో యువ నాయకులు భారీ స్థాయిలో తరలివచ్చారు. వివిధ మండలాల నుంచి కాంగ్రెస్, బిజెపి పార్టీల నుంచి పెద్ద మొత్తంలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో టిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ గత తొమ్మిదేళ్లలో దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయలేని అభివృద్ధి పనులను ప్రవేశపెట్టిన పథకాలను ఉద్యమ నాయకుడు సీఎం కెసిఆర్ ఆధ్వర్యంలో అమలు చేశారని చెప్పారు. తెలంగాణ రాక ముందు తాగునీటికి కరెంటుకు నానా అవస్థలుపడే వారిని, ఆసరా పెన్షన 200 రూపాయలు సరిపోక వృద్ధులు ఇబ్బందులు పడ్డారని గుర్తుచేశారు.మరిప్పుడు ఆ పరిస్థితులు ఉన్నాయని ఒకసారి గమనించాలని చెప్పారు. ప్రతి ఊరికి మిషన్ భగీరథ ట్యాంక్ వచ్చిందని, ప్రతి ఇంటికి నల్ల నీరు చేరాయని, గుంటపొలం ఉన్న రైతుకు కూడా రైతుబంధు వస్తుందని ఎన్నో సంక్షేమ పథకాలు తెలంగాణ ప్రభుత్వ హయాంలో అమలవుతున్నాయన్నారు. కాంగ్రెస్ పార్టీ 11సార్లు అధికారం చేపట్టి కనీసం తాగునీరు కూడా అందజేయలేదన్నారు. టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మూడు గంటల కరెంటు రైతులకు సరిపోతుందని చెబుతున్నారని కాంగ్రెస్ కరెంటు కావాలా, కెసిఆర్ కరెంటు కావాలా రైతులే చెప్పాలన్నారు. డబుల్ బెడ్‌రూమ్‌లేని నిరుపేదలందరికి ఇల్లు అందజేస్తామని ప్రతి దళిత అర్హుడికి దళిత బంధు పథకం విడతల వారిగా అమలు చేస్తామన్నారు. త్వరలోనే బిసిబంధు మైనార్టీ బందు కూడా అమలు చేస్తామని తెలిపారు. ఈనెల 16న సీఎం కెసిఆర్ పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం మొదటి పంపును ప్రారంభించడానికి నార్లాపూర్ వస్తున్నారని, ప్రతి గ్రామం నుంచి పనులు ఇంత అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వానికే మద్దతుగా నిలాలని, టిఆర్ఎస్ ప్రభుత్వానికి, సీఎం కెసిఆర్‌కు అండగా ఉండాలని ఈ సందర్భంగా కోరారు. కార్యక్రమంలో డిసిఎంఎస్ ఛైర్మన్ పట్ల ప్రభాకర్‌రెడ్డి, సంగీత నాటక అకాడమి మాజీ ఛైర్మన్ బాద్మి శివకుమార్, సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రణీల్‌చందర్, టిఆర్ఎస్ యువనేత చించోడ్ అభిమన్యురెడ్డి, నాయకులు శ్రీశైలం యాదవ్, నాగిరెడ్డి, ఇమ్ము, వీరేష్, రవి, కౌన్సిలర్లు ముడా డైరెక్టర్లు నాయకులు పాల్గొన్నారు.

## దళితబంధు పథకాన్ని దేశ వ్యాప్తంగా అమలు చేయాలి..

**ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు**



సంతలో వ్యాపారస్తులతో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్, గువ్వల బాలరాజు

**లింగాల, సెప్టెంబరు 10 ప్రభాతవార్త :** తెలంగాణ ఉద్యమనేత, రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్రంలో అమలు చేస్తున్న దళిత బంధు పథకాన్ని దేశ వ్యాప్తంగా అమలు చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలాజు అన్నారు. ఆదివారం లింగాలలో వారంతపు సంతలో చిరు వ్యాపారస్తులతో కలిసి మాట్లాడారు. నిర్లక్ష్యానికి గురైన దళిత జాతికి చేయూతనందిస్తూ వారిని ఆర్థికంగా బలోపేతం చేస్తూ వ్యాపార వేత్తలుగా, లక్షాధికారులుగా చేయడానికి గాను ముఖ్యమంత్రి కెసిఆర్ సాహసోపేతమైన నిర్ణయం తీసుకుంటూ ప్రతిష్టాత్మకంగా దళితబంధును అమలు చేసిన ఘనత కెసిఆర్ ప్రభుత్వానికి దక్కిందన్నారు. త్రాగునీటి ఎద్దడి నివారణకు రాష్ట్రంలో మిషన్ భగీరథ పథకాన్ని తీసుకొచ్చి వచ్చి రెండు లక్షల కిలోమీటర్ల పైప్‌లైన్ ద్వారా ఇంటికి స్వచ్ఛమైన త్రాగు నీరు ఇచ్చినటువంటి పథకాలను దేశ వ్యాప్తంగా అమలు చేయాలన్నారు. పేదల అభివృద్ధి కోసం కెసిఆర్ ప్రభుత్వం పాటు పడుతుందని అన్నారు. పేద వర్గాల అభివృద్ధి కోసం పాటుపడుతున్న కెసిఆర్ విధానాలు, పాలన పట్ల జాతీయ స్థాయిలో మంచి గుర్తింపు లభించిందని గుర్తు చేశారు. చదువుకున్న యువ రైతులు సైతం సొంతంగా వ్యాపారాలు చేసుకోవడం యువతకు ప్రేరణగా నిలుస్తున్నారని అన్నారు. ఒక పక్క చదువుకుంటూనే మరోపక్క వ్యాపారాలు చేసుకుంటున్న దళిత జాతికి చెందిన సురెందర్, కృష్ణ, ప్రవీణ్ లాంటి యువకులు అందరికి స్ఫూర్తిదాయకమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాల పట్ల ఆకర్షితులయ్యే ఇతర పార్టీల నుంచి బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ కోనేటి తిరుపతయ్య, సింగిల్‌విండో అధ్యక్షులు హనుమంతురెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సుధీర్‌గౌడ్, పట్టణ అధ్యక్షులు ఎల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహబూబ్‌నగర్ నుంచి దత్తాత్రేయ ఆలయానికి ప్రత్యేక బస్సు

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 10, ప్రభాతవార్త :** అధిక శ్రావణ మాసం అమవాస్యను పురస్కరించుకొని కర్ణాటక రాష్ట్రం గుల్బర్గాలోని గానుగాపూర్ దత్తాత్రేయ దేవస్థానానికి ప్రత్యేక బస్సు నడుపుతున్నట్లు మహబూబ్‌నగర్ ఆర్టీసీ డిపో మేనేజర్ సుజాత ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల13న మధ్యాహ్నం 2గంటలకు మహబూబ్‌నగర్ నుంచి బస్సు బయలుదేరుతుందని, 6గంటల వరకు గుల్బార్గాలోని శనగ బసవేశ్వర దేవస్థానం చేరుకుంటారని అక్కడ దర్శన అనంతరం రాత్రి వరకు గానుగాపూర్ చేరుకుంటారని అక్కడే బస చేసి ఉదయం సంగమ స్నానం చేసి గానుగాపూర్‌లో దేవస్థానంలో పెద్ద హారతి అనంతరం తిరుగు ప్రయాణంలో యానగుందిలోని మాతా మాణికేశ్వరి దేవస్థానం వద్ద దర్శనం అనంతరం సాయంత్రం మహబూబ్‌నగర్‌కు చేరుకుంటారని తెలిపారు. పూర్తి వివరాలకు సెల్ 7382827102,9985320529 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

## పాలమూరు జిల్లా నేడు సస్యశ్యామలం..

**ఈనెల 16న కొల్లాపూర్‌లో నిర్వహించే సీఎం కెసిఆర్ సభను విజయవంతం చేద్దాం**

**నాగర్‌కర్నూల్ ఎంపి పోతుగంటి రాములు**



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపి రాములు

**లింగాల, సెప్టెంబరు 10 ప్రభాతవార్త :** రాష్ట్రంలో ప్రతిపక్షాలు కాంగ్రెస్, బిజెపి పార్టీలు ఎన్ని జిమ్మిక్కులు చేసిన ముచ్చటగా మూడోసారి అధికారం బిఆర్ఎస్‌దేనని నాగర్‌కర్నూల్ ఎంపి పోతుగంటి రాములు అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో విలేఖరులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నాగర్‌కర్నూల్ ఎంపి రాములు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి గత తొమ్మిది సంవత్సరాలలో చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలు రాబోయే ఎన్నికల్లో గెలిపిస్తాయని అన్నారు. నాడు గత ప్రభుత్వాల హయాంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అభివృద్ధికి నోచుకోక తెలుగుబాటు తనానికి గురై ఆకలితో అలమటించి కరువు జిల్లాగా మారిందన్నారు. నేడు రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ అనేక సంక్షేమ పథకాలను అమలుచేసి ప్రతిగడపకు ఏదో ఒక రూపంలో ప్రభుత్వ ఫలాలు అందుతున్నాయని అన్నారు. అదేవిధంగా కొల్లాపూర్ రిజర్వాయర్ ఏర్పాటు చేయడంతో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాతో పాటు రంగారెడ్డి, నల్లగొండ జిల్లాలు కూడా హరితమయంగా మారడమే కాకుండా సస్యశ్యామలంగా అవుతాయన్నారు. ఈనెల 16న కొల్లాపూర్‌లో నిర్వహించే సీఎం కెసిఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని పార్టీ కార్యకర్తలు, అభిమానులు, ప్రజా ప్రతినిధులు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు సుధీర్‌గౌడ్, మగ్దుంపూర్ సర్పంచ్ హనుమంతు నాయక్, బిఆర్ఎస్ నాయకులు బంగారయ్య పాల్గొన్నారు.